ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి మూడు రోజుల పాటు ఒడిశాలో పర్యటిస్తారు.

2. బ్రిక్స్ కూటమి దేశాల జాతీయ గణాంక సంస్థల అధిపతుల సమావేశం భారత్ అధ్యక్షతన ఈరోజు నుండి రెండు రోజుల పాటు లక్నోలో జరుగుతుంది.

3. చురుకైన ప్రజా భాగస్వామ్యం, యువత నాయకత్వం ద్వారానే డ్రగ్ రహిత భారతదేశం అనే కల సాకారమవుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ అన్నారు.

4. గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ నిన్న రాత్రి ముగిశాయి. దీంతో 2030 అహ్మదాబాద్ కామన్వెల్త్ గేమ్స్ కౌంట్‌డౌన్ అధికారికంగా ప్రారంభమైంది.

## MORN.PRESIDENT - ODISHA VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి మూడు రోజుల పాటు ఒడిశాలో పర్యటి స్తారు. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి కటక్ , భువనేశ్వర్, బ్రహ్మపూర్, గంజాం జిల్లాలోని తప్తపాని ప్రాంతాలలో జరిగే పలు విద్యా, సాంస్కృతిక, అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాష్ట్రపతి ఈరోజు కటక్‌లో 'జగద్గురు కృపాలు విశ్వవిద్యాలయాన్ని' ప్రారంభిస్తారు. రేపు దక్షిణ ఒడిశా లో జరిగే పలు కార్యక్రమాలకు హాజరయ్యే ముందు తప్తపాని సమీపంలోని 'మా కంధుని దేవి ఆలయం'లో పూజలు నిర్వహిస్తారు. రాష్ట్రపతి పర్యటన నిమిత్తం విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. భువనేశ్వర్, కటక్‌లలో సుమారు 40 ప్లాటూన్ల పోలీసు బలగాలను మోహరించారు.

రాష్ట్రపతి కార్యక్రమాలు సజావుగా సాగేలా ట్రాఫిక్ నియంత్రణ , నిఘా, ఇతర భద్రతా చర్యలను ముమ్మరం చేశారు.

**NSD**

**REV.BRICS NSO MEET**

బ్రిక్స్ కూటమి దేశాల జాతీయ గణాంక సంస్థల అధిపతుల సమావేశం భారత్ అధ్యక్షతన ఈరోజు నుండి రెండు రోజుల పాటు లక్నోలో జరుగు తుంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం అనే ఇతివృత్తం ఆధారంగా ఈ సమావేశం జరుగుతుంది. ఇది డేటా నాణ్యత , ఆవిష్కరణలు, గణాంక వ్యవస్థల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రధాన బ్రిక్స్ గణాంక ఉత్పత్తులను బలోపేతం చేయడం , జాతీయ గణాంక వ్యవస్థలలో ఆవిష్కరణలు, సంస్కరణలు , డేటా వ్యాప్తి , అందుబాటును పెంచడం , స్థూల ఆర్థిక , రంగాల వారీ గణాంకాలను బలోపేతం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం.

**NSD**

**COUNTING-BY ELECTIONS**

బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఈరోజు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బీహార్‌లోని బాంకీపూర్ , గుజరాత్‌లోని మంజల్‌పూర్ , మధ్యప్రదేశ్‌లోని దతియా నియోజకవర్గాలకు గత నెల 30వ తేదీన పోలింగ్ జరిగింది. ఈ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు , ఆ తర్వాత ఉదయం 8:30 గంటల నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లలో నమోదైన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ మూడు రాష్ట్రాల్లో లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు ఎన్నికల సంఘం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసింది.

**NSD**

**MBBS COUNSELING**

ఆల్ ఇండియా కోటా కింద ఎంబీబీఎస్, ఇతర అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మొదటి విడత కౌన్సిలింగ్ రేపటి నుండి ప్రారంభం కానుంది. అలాగే , 2026-27 బ్యాచ్ విద్యా సంవత్సరం సెప్టెంబర్ 8 నుండి ప్రారంభమవుతుంది. మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం... డీమ్డ్ , కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు మొదటి విడత కౌన్సిలింగ్ రేపటి నుండి ఈనెల 17 వరకు జరుగుతుంది. కాలేజీల్లో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 22. రెండో విడత కౌన్సిలింగ్ ఆగస్టు 24 నుండి సెప్టెంబర్ 2 వరకు, మూడో విడత కౌన్సిలింగ్ సెప్టెంబర్ 10 నుండి సెప్టెంబర్ 18 వరకు జరుగుతుంది. ఇక మిగిలిపోయిన సీట్ల భర్తీ సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 3 వరకు షెడ్యూల్ చేయబడింది. ఆ తర్వాత కాలేజీల్లో చేరడానికి చివరి తేదీ అక్టోబర్ 10.

రాష్ట్ర కోటా సీట్ల విషయానికి వస్తే... మొదటి విడత కౌన్సిలింగ్ ఈనెల 13 నుండి 22 వరకు జరుగుతుంది. రెండో విడత కౌన్సిలింగ్ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 8 వరకు, మూడో విడత కౌన్సిలింగ్ సెప్టెంబర్ 16 నుండి సెప్టెంబర్ 26 వరకు నిర్వహిస్తారు. రాష్ట్ర కోటా కింద మిగిలిపోయిన సీట్ల భర్తీ అక్టోబర్ 3 నుండి అక్టోబర్ 5 వరకు జరుగుతుంది. కౌన్సిలింగ్‌లో పాల్గొనే అన్ని విద్యాసంస్థలు, రాష్ట్ర కౌన్సిలింగ్ అధికారులు , నిర్దేశిత సంస్థలు ఈ షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించాలని ఎంసీసీ ఆదేశించింది.

**NSD**

**MANDAVIYA-DRUG FREE INDIA**

చురుకైన ప్రజా భాగస్వామ్యం , యువత నాయకత్వం ద్వారానే డ్రగ్ రహిత భారతదేశం అనే కల సాకారమవుతుందని కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ కోసం నషా ముక్త్ యువ ' జాతీయ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ... ఈ 100 వారాల ప్రచారం లో దేశ నిర్మాణంలో యువతను సమీకరించే లక్ష్యంతో చేపట్టిన దేశవ్యాప్త ప్రజా ఉద్యమ మని అన్నా రు. వికసిత్ భారత విజన్‌ను

సాధించడంలో ఆరోగ్యవంతమైన , అవగాహన కలిగిన , సాధికారత పొందిన యువత ప్రధాన భూమిక పోషిస్తారని పేర్కొన్నారు. మై భారత్' వేదిక 2 కోట్ల 24 లక్షల కంటే ఎక్కువ మంది యువతను దేశ నిర్మాణ కార్యక్రమాలతో అనుసంధానించిందని మంత్రి తెలిపారు.

**NSD**

**REV.PM-NASHA MUKT BHARAT**

వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో దేశ యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా , ఆత్మవిశ్వాసంతో ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ ' ప్రారంభ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. యువత - మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి , ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యసనం - వ్యక్తులను వారి లక్ష్యాల నుంచి దారి మళ్లించి , కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని ప్రధాని పేర్కొన్నారు.

BYTE-NARENDRA MODI

NSD

**CWG-AHMEDABAD**

నిన్న రాత్రి గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ ముగియడంతో , 2030 అహ్మదాబాద్ కామన్వెల్త్ గేమ్స్ కౌంట్‌డౌన్ అధికారికంగా ప్రారంభమైంది. ముగింపు వేడుకల సందర్భంగా జరిగిన బాధ్యతల అప్పగింత ప్రదర్శనలో భారతదేశం తన ప్రాచీన తత్వశాస్త్రం , సమకాలీన కళాత్మకత , సాంస్కృతిక వైభవాన్ని మేళవించి ప్రపంచానికి అహ్మదాబాద్ ఘనంగా ఆహ్వానం పలికింది.

కింగ్ చార్లెస్ III తరపున హాజరైన ఎడిన్‌బర్గ్ డ్యూక్ ప్రిన్స్ ఎడ్వర్డ్ , గ్లాస్గో క్రీడలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. నాలుగేళ్ల తర్వాత జరగబోయే 24వ కామన్వెల్త్ గేమ్స్ సంబరాల

కోసం అహ్మదాబాద్ ను సందర్శించాలని అన్ని దేశాల అథ్లెట్లకు పిలుపునిచ్చారు. వేదికపై కామన్వెల్త్ గేమ్స్ జెండా ప్రదర్శనతో అధికారిక హ్యాండోవర్ ప్రక్రియ ప్రారంభమైంది.

11 రోజుల పాటు జరిగిన పోటీల తర్వాత, 2026 గ్లాస్గో క్రీడల్లో 13 స్వర్ణాలు, 17 రజతాలు, తొమ్మిది కాంస్యాలతో కలిపి మొత్తం 39 పతకాలు గెలుచుకుని, పతకాల పట్టికలో నాల్గవ స్థానంలో నిలిచిన భారత అథ్లెట్లు సంతృప్తితో స్వదేశానికి పయనమయ్యారు.

**NSD**

**IMD**

అరుణాచల్ ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. అలాగే రేపటి వరకు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కోస్తాంధ్ర, కేరళ, మాహె, లక్షద్వీప్, ఉత్తర కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో రేపటి వరకు ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**JITENDRA SINGH- PROJECT REVIEW**

జమ్మూ కాశ్మీర్, కథువా జిల్లా లోని ఉజ్ బహుళార్థసాధక ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిగతులు, దశలవారీ అమలు ప్రణాళికను కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమీక్షించారు. ఈ ప్రాజెక్ట్ అమలు బాధ్యతలను నిర్వర్తిస్తున్న జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ 'వాప్కోస్ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

**NSD**

**MK MP-I 03.08.2026**

**MORN.PRESIDENT - ODISHA VISIT**

President Droupadi Murmu will begin a three-day visit to Odisha today. During her visit, the President will participate in a series of educational, cultural and official engagements in Cuttack, Bhubaneswar, Brahmapur and Taptapani in Ganjam district. The President is scheduled to inaugurate Jagadguru Kripalu University at Cuttack today. Tomorrow, she will travel to southern Odisha to offer prayers at the Maa Kandhuni Devi Temple near Taptapani before attending other official programmes.

Elaborate security arrangements have been made for the visit. Around 40 platoons of police have been deployed in Bhubaneswar and Cuttack, while traffic regulation, surveillance and other security measures have been intensified to ensure the smooth conduct of the President's engagements.

**<> PRAKASH DASH/BHUBANESWAR/CB/0346HRS**

MK DP-I 02.08. 2026

**REV.PM-NASHA MUKT BHARAT**

Prime Minister Narendra Modi today said that as India moves towards becoming a Viksit Bharat, the nation's youth must be physically fit, mentally strong, and full of self-confidence. Speaking on the launch of 'Nasha Mukt Yuva for Viksit Bharat Sankalp Abhiyan' virtually in New Delhi today, Mr Modi said young people should always stay away from drugs and embrace a healthy lifestyle. He added that the launch will mark the beginning of a 100-week nationwide Jan Bhagidari campaign against substance abuse. Mr Modi said that weekly activities will be organised every Sunday across the country to promote awareness and encourage public participation in building a drug-free society.

Mr Modi said said that drug addiction diverts people from their goals and distances them from achieving their dreams. He said that addiction not only destroys families but also weakens the strength of the nation. Stressing the need to protect the youth from the menace of drugs, he said young people must understand the serious consequences of addiction. Mr Modi reminded that the drugs ultimately ruin careers, disrupt family life, and destroy the future of individuals.

BYTE-NARENDRA MODI

More than one crore youth from 28 thousand locations

across the country have participated in the event. The Participants include Governors of States, Chief Ministers of States, MY Bharat and National Service Scheme volunteers, as well as participants from schools, colleges, universities, youth clubs, NGOs, and spiritual organisations.

SAKLEN/1214HRS

**SWATI:MEENU EP-1 02.08.2026**

**MANDAVIYA-DRUG FREE INDIA**

Union Minister for Youth Affairs and Sports, Dr. Mansukh Mandaviya, today said the dream of a drug-free India can be realised only through active public participation and the leadership of the youth. He was addressing a programme at Amrita Hospital in Faridabad after the national launch of the Nasha Mukt Yuva for Viksit Bharat Sankalp Abhiyan, launched by Prime Minister Narendra Modi. Dr. Mandaviya described the 100-week campaign as a nationwide people's movement aimed at mobilising the youth for nation-building. He said healthy, aware and empowered young people are central to achieving the vision of a developed India.

The Minister said the MY Bharat platform has connected more than two crore and 24 lakh youth with nation-building initiatives. He added that, in collaboration with spiritual organisations, youth groups and de-addiction experts, a comprehensive 100-week action plan has been prepared to strengthen the campaign against substance abuse, with several spiritual organisations across the country joining the initiative. <><><>

**ASHWANI KUMAR SHARMA, CHANDIGARH,MAIL,1922 HRS.**

**SWATI EP-1 02.08.2026**

**JITENDRA SINGH- PROJECT REVIEW**

Union Minister of State for Prime Minister's Office Dr. Jitendra Singh today reviewed the status and phased implementation roadmap of the Ujh Multipurpose Project in Kathua district of Jammu and Kashmir. The Minister held a meeting with the officials of WAPCOS Ltd., a government undertaking under the Ministry of Jal Shakti, which has been entrusted with the implementation of the project. He emphasised the need for expeditious implementation so that the benefits of this strategically important project reach the people at the earliest. He advised the officials to explore

innovative solutions and implementation strategies while maintaining the highest standards of quality, safety and efficiency. Dr Singh said that the revival of the Shahpurkandi project in 2019, and the revival of the Ujh Multipurpose Project in 2026 reflect the government's resolve to realise long-delayed projects, optimise the use of India's water resources and deliver tangible benefits to the people.

Located on the Ujh River, a major tributary of the Ravi, the Ujh Multipurpose Project is designed to generate around 186 Megawatt to 212 Megawatt of electricity. It is expected to provide irrigation to nearly 90,000 hectares of agricultural land in Kathua and Samba districts of Jammu and Kashmir, as well as Pathankot and Gurdaspur districts of Punjab. The project will also supply drinking water to Kathua district and provide industrial water.

<><><>**AMAN/2020 HRS**

**MK MP-II 03.8.2026**

**CWG-AHMEDABAD**

The countdown to the 2030 Ahmedabad Commonwealth Games has officially begun, with the curtain falling on the Glasgow Commonwealth Games last night. As the curtain came down, India offered the world a vibrant invitation to Ahmedabad, blending ancient philosophy, contemporary artistry and cultural grandeur in a handover presentation that officially launched the journey towards the centenary edition of the Games in 2030. Prince Edward, Duke of Edinburgh, representing King Charles III, formally declared the Games closed in Glasgow. He called up on athletes of all countries and territories to visit Ahmedabad, in four years time to celebrate the 24th Commonwealth Games. The formal handover began with the Commonwealth Games flag making its symbolic journey across the arena. Led by bearers holding the Scottish and Indian flags, the procession lowered the folded Games flag. Glasgow's Lord Provost Jacqueline McLaren then passed it to Commonwealth Games Scotland vice-chair Susan Jackson, two-time Olympic medallist Neeraj Chopra, Indian Olympic Association president PT Usha, and finally Gujarat Deputy Chief Minister Harsh Sanghavi. This marked the official transfer of hosting responsibilities from Scotland to India. India last hosted the Commonwealth Games in New Delhi in 2010. After 11 days of intense competition, Indian athletes departed from Glasgow as a satisfied bunch after wining 39 medals at the 2026 Games, including 13 gold, 17 silver, and nine bronze, to end in fourth position on the standings.

<><><>mk/PTI/0443HRS

**MK MP-I 03.08.2026**

**MBBS COUNSELING**

The first round of counselling for admission to MBBS and other undergraduate medical courses under the All India Quota will begin from tomorrow and the academic session for the 2026-27 batch will commence on September 8. According to the schedule released by the Medical Counselling Committee (MCC), the first round of counselling for deemed and central universities will be held from August 4 to August 17. The last date for joining will be August 22.

The second round of counselling will take place from August 24 to September 2, followed by the third round from September 10 to September 18.

The stray vacancy round is scheduled from September 28 to October 3. The last date for joining after the stray vacancy round is October 10.

For state quota seats, the first round of counselling will be conducted from August 13 to August 22, with candidates required to join by August 28. The second round will be held from August 31 to September 8 and the third round from September 16 to September 26. The stray vacancy round for state quota seats will be conducted from October 3 to October 5. The MCC has directed all participating institutions, state counselling authorities and designated agencies to strictly adhere to the schedule.

The MCC has introduced a series of improvements in the NEET-UG 2026 counselling process, including doing away with mandatory physical reporting for candidates opting for seat upgrade in an effort to make the admission process "more transparent and student-friendly".

**MK::SK MP-I 03.08.2026**

**REDDY-ELECTRIC BUS**

Union Coal and Mines Minister Kishan Reddy has hailed the launch of India's first commercial electric bus by Keto Motors as another milestone in the country's clean transport journey. Speaking at the launch event, he praised the engineers and staff behind the specially designed nine-metre electric bus, which was handed over to an operating partner. The minister highlighted the government's full support for electric mobility, covering manufacturing, batteries, charging infrastructure, and research. Mr Redddy

also referred to the National Critical Mineral Mission, backed by 34,000 crore rupees, and described Telangana as a growing hub for electric mobility and semiconductor design.

**SAPTHAGIRI, HYDERABAD,MAIL/0555**

**MK::SK MP-I 03.08.2026**

**REV.BRICS NSO MEET**

The meeting of Heads of National Statistical Offices (NSO) of BRICS Countries (Brazil, Russia, India, China, South Africa, Egypt, Ethiopia, Indonesia, Iran, Saudi Arabia, and the United Arab Emirates (UAE)) will be held under the Chairship of India from today to tomorrow in Lucknow. Our correspondent has the details:

**[V/C - SUSHIL]**

***India's BRICS Chairship is guided by the overarching theme "Building for Resilience, Innovation, Cooperation and Sustainability (BRICS)." Within the BRICS Statistics track, India has adopted the theme "Quality Statistics as Driver of Change", reflecting an unwavering commitment to data quality, innovation, effective dissemination, and people-centric statistical systems. The meeting aims on Strengthening Core BRICS Statistical Products, Innovation and Reform in National Statistical Systems, Data Dissemination and Accessibility Strengthening Macroeconomic and Sectoral Statistics. The objective is to further strengthen cooperation in the areas of dissemination of statistics, innovation in statistical systems, and the exchange of knowledge and best practices.Two half-day side events will also be organized alongside the meeting on Unlocking the Potential of Administrative Data and Al Readiness in the Evolving Data Ecosystem. SUSHIL CHANDRA TIWARI AKASHVANI NEWS LUCKNOW.***

**SUSHIL CHANDRA TIWARI, LUCKNOW,MAIL/0555**

**MK MP-I 03.08.2026**

**COUNTING-BY ELECTIONS**

All arrangements are in place for the counting of votes today for the

by-elections to three Assembly constituencies in Bihar, Gujarat and Madhya Pradesh. Polling for the Bankipur constituency in Bihar, Manjalpur in Gujarat and Datia in Madhya Pradesh was held on the 30th of last month. Counting of votes will begin at 8 this morning. Postal ballots will be counted first, followed by the counting of votes recorded in Electronic Voting Machines from 8:30 AM. The Election Commission has made robust security arrangements to ensure smooth counting in all three states.In Madhya Pradesh, counting for the Datia Assembly seat will be held at Government Polytechnic College, where 20 counting tables have been set up.

<><><>**NET/ABHINAV GOEL/CB/0353HRS**

**MK MP-I 03.08.2026**

**IMD WEATHER**

The India Meteorological Department has issued an orange colour warning for heavy to very heavy rainfall over Arunachal Pradesh, Bihar, Sub Himalayan West Bengal and Sikkim today. Heavy rainfall is also expected over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh Uttarakhand, Uttar Pradesh, Andaman and Nicobar Islands, Odisha, Chhattisgarh, Jammu and Kashmir, Ladakh and Jharkhand till tomorrow. Similar conditions are expected over Karnataka, Kerala, Mahe, Konkan, Goa, Madhya Maharashtra, Tamil Nadu, Puducherry, Karaikal and North-Eastern parts of India today.

The Weather Department has also forecast thunderstorms, lightning and gusty winds over Coastal Andhra Pradesh, Kerala, Mahe, Lakshadweep, North Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Andaman and Nicobar Islands till tomorrow.

<><>**SAUMYA/0641 HRS**